




గురువారం 17 జూలై 2025 పేజీలు : 10

# రైతుల కోసం ముందుంజ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

ఈరోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల కోసం నిర్మించిన మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేయాలని కోరుతూ రైతులకు వానాకాలం పంటకోసం మల్లన్న సాగర్ జలలాను కోడకండ్ల కెనాల్ వద్ద కూడవెల్లి వాగులోకి నీటిని వదిలి రైతుల పంట పొలాలకు నీళ్ళు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వన్నీ డిమాండ్ చేయడం జరిగింది..ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రైత్తులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతులకు మల్లన్న సాగర్ ద్వారా నీళ్లను వదిలి పంట సమయానికి నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చేస్తే...

# రైతులందరూ పిఎస్బిని ఉపయోగించాలి



రంగంపేట గ్రామంలో రైతు కృష్ణ వ్యవసాయ పొలంలో పిఎస్బి పాస్ఫరస్ సాల్యూబైజ్డ్ బ్యాక్టీరియా ఉపయోగించే విధానం దాని లాభాలపైన కెవికె సైంటిస్ట్ రవికుమార్ సార్ ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారి  రాజశేఖర్ గౌడ్ మరియు రైతుల సమక్షంలో రైతులకి క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.రైతులు అధికంగా ఉపయోగిస్తున్న భాస్వరపు ఎరువుల వలన నేలలో బాస్వారపు నిలువలు అధిక మోతాదులో ఉన్నట్టు గమనించడం జరిగిందన్నారు.




## డిఎంహెచ్ఓ ఉత్తర్వులు సైతం

# పట్టించుకోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్

**మండల వైద్యాధికారిని సైతం  పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావునిస్తుంది, డీఎంహెచ్వో నర్సింగ్ హోమ్ ని రద్దు చేసిన విషయాన్ని పలు పత్రికలు ప్రచురించకపోవడం శోషనీయం**

**మండల కేంద్రంలో గల ప్రాథమిక చికిత్సకేంద్రాలలో సౌకర్యాలపై ఔషధాల విక్రయాలపై సరైన నియంత్రణ లేకపోవడం బాధాకరం**

రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ విద్య,వైద్య రంగానికి ప్రాముఖ్యతనిస్తున్న తరుణంలో శివ్వంపేట మండల కేంద్రంలో కొన్ని ప్రైవేట్ ప్రాథమిక చికిత్స కేంద్రాలు వైద్యాన్ని లాభాలు తెచ్చిపెట్టే వృత్తిగా మార్చారు,తమ లాభం కోసం పేదవాడి ప్రాణాన్ని పణంగా పెట్టిన పట్టించుకోని మండల వైద్యాధికారినీ,శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన బోయిని బిక్షపతి గత జనవరి 2వ తేదీన స్థానిక ప్రైవేట్ దవాఖాన శ్రీ సాయి నర్సింగ్ హోమ్ కి అనారోగ్యంతో వెళ్ళగా అతని అడ్మిట్ చేసుకున్న శ్రీ సాయి నర్సింగ్ హోమ్ సిబ్బంది అందించిన మందులు,వైద్యం,వికటించి జనవరి 4వ తేదీన బిక్షపతి మరణించడం జరిగింది, బిక్షపతి కుటుంబ సభ్యులు శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ఎదుట ధర్నా నిర్వహించగా ఉప వైద్యాధికారి శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ని సందర్శించి తాత్కాలికంగా మూసి వేయడం జరిగింది,ఆసుపత్రి నిర్వాకంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా,కోర్టు సూచన మేరకు క్లినికల్ ఎస్టాబ్లేష్ మెంట్ యాక్ట్ 2010 రూమ్స్ (ఆర్ అండ్ ఆర్) ప్రకారం శివ్వంపేట మండల కేంద్రంలో గల శ్రీ సాయి నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తూ ..

# డిఎంహెచ్ఓ ఉత్తర్వులు సైతం పట్టించుకోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్,,

**మండల వైద్యాధికారిని సైతం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావునిస్తుంది,**

**డీఎంహెచ్వో నర్సింగ్ హోమ్ ని రద్దు చేసిన విషయాన్ని పలు పత్రికలు ప్రచురించకపోవడం శోచనీయం**

**మండల కేంద్రంలో గల ప్రాథమిక చికిత్సకేంద్రాలలో సౌకర్యాలపై ఔషధాల విక్రయాలపై సరైన నియంత్రణ లేకపోవడం బాధాకరం**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 17** రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ విద్య,వైద్య రంగానికి ప్రాముఖ్యతనిస్తున్న తరుణంలో శివ్వంపేట మండల కేంద్రంలో కొన్ని ప్రైవేట్ ప్రాథమిక చికిత్స కేంద్రాలు వైద్యాన్ని లాభాలు తెచ్చిపెట్టే వృత్తిగా మార్చారు,తమ లాభం కోసం పేదవాడి ప్రాణాన్ని పణంగా పెట్టిన పట్టించుకోని మండల వైద్యాధికారినీ,శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన బోయిని బిక్షపతి గత జనవరి 2వ తేదీన స్థానిక ప్రైవేట్ దవాఖాన శ్రీ సాయి నర్సింగ్ హోమ్ కి అనారోగ్యంతో వెళ్ళగా అతని అడ్మిట్ చేసుకున్న శ్రీ సాయి నర్సింగ్ హోమ్ సిబ్బంది అందించిన మందులు,వైద్యం,వికటించి జనవరి 4వ తేదీన బిక్షపతి మరణించడం జరిగింది, బిక్షపతి కుటుంబ సభ్యులు శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ఎదుట ధర్నా నిర్వహించగా ఉప వైద్యాధికారి శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ని సందర్శించి తాత్కాలికంగా మూసి వేయడం జరిగింది,ఆసుపత్రి నిర్వాకంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా,కోర్టు సూచన మేరకు క్లినికల్ ఎస్టాబ్లేష్ మెంట్ యాక్ట్ 2010 రూమ్స్ (ఆర్ అండ్ ఆర్) ప్రకారం శివ్వంపేట మండల కేంద్రంలో గల శ్రీ సాయి నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తూ జిల్లా వైద్యాధికారి ఉత్తర్వులను జారీ చేయడంమే కాకుండా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను స్థానిక వైద్యాధికారికి అందజేసినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు,అయినా శ్రీ సాయి నర్సింగ్ యధావిధిగా నడవడంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, నర్సింగ్ హోమ్ రద్దు అయినట్టు డిఎంహెచ్వో ఉత్తర్వులు జారీ చేసిన,స్థానిక మండల పి హెచ్ సి వైద్యాధికారిని సాయి సౌమ్య మౌనం పట్ల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు,జిల్లా వైద్యాధికారి ఉత్తర్వులను బేఖాత చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది,శ్రీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు కొంతమంది పత్రిక విలేకరులను తమ ఆర్థిక బలంతో మభ్యపెట్టడం,డి ఎం హెచ్ ఓ జారీ చేసిన ఉత్తర్వులను కొన్ని ప్రముఖ పత్రికలు ప్రచురించకపోవడం,శ్రీ నర్సింగ్ యధావిధిగా నడుస్తున్న మండల వైద్యాధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు పలు రకాల అనుమానం వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా మండల వైద్యాధికారులు మేల్కొని శ్రీ నర్సింగ్ హోమ్ పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయం చేశారు,



# రైతులందరూ పిఎస్బిని ఉపయోగించాలి

ఏ ఈ ఓ రాజశేఖర్ గౌడ్

**కొల్చారం( ప్రజాజ్యోతి) జూలై 16:** రంగంపేట గ్రామంలో రైతు కృష్ణ వ్యవసాయ పొలంలో పిఎస్బి పాస్ఫరస్ సాల్యుబైజ్ బ్యాక్టీరియా ఉపయోగించే విధానం దాని లాభాలపైన కెవికె సైంటిస్ట్ రవికుమార్ సార్ ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ గౌడ్ మరియు రైతుల సమక్షంలో రైతులకి క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.రైతులు అధికంగా ఉపయోగిస్తున్న భాస్వరపు ఎరువుల వలన నేలలో బాస్వారపు నిలువలు అధిక మోతాదులో ఉన్నట్టు గమనించడం జరిగిందన్నారు. ఈ విధంగా నేలలో భాస్వరపు నిలువలు పెరిగినప్పుడు మొక్కకు కావలసిన సూక్ష్మ పోషకాలు అనగా జింకు బోరాన్ మెగ్నీషియం వంటి సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా మొక్క ఎదుగుదల లోపించడం జరుగుతుందన్నారు. అలాగే నేల పైపోర గట్టిగా ఏర్పడటం జరుగుతది కావున రైతులు ఈ పిఎస్బి పాస్ఫరస్ సాల్యుబైజేడ్ బ్యాక్టీరియా ఒక లీటరు 180 రూపాయలకు మనకు మార్కెట్లో దొరుకుతుంది కృషి విజ్ఞాన కేంద్రం తునికి లో కూడా అందుబాటులో ఉందని రైతులు తప్పకుండా ఈ పి ఎస్ బి ని ఉపయోగించి నేలలో మొక్కకు అందని రూపంలో స్థిరంగా ఉన్న



భాస్వరాన్ని మొక్కలకు అందే విధంగా చేయవచ్చని అలాగే బాస్వరం ఎరువు పై పెట్టే ఖర్చును తర్వాత పంటకి భాస్కర్ తగ్గించడం వల్ల ఖర్చు తగ్గించుకోవచ్చని భాస్వరం విలువలు తగ్గడం వల్ల నేలా గుల్లబడటం జరుగుతుందని తెలిపారు. నీరు భాగా నేల అడుగు పోరోల్లోకి ఇంకడం జరుగుతుందని అలాగే సూక్ష్మ పోషకాలు కూడా మొక్కకు కావలసినంత అందడం జరుగుతుంది కావున రైతులందరూ ఈ పి ఎస్ బి వినియోగించాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు

# రైతుల కోసం ముందుంజ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**గజ్వేల్ ప్రజాజ్యోతి జూలై 16 :**ఈరోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల కోసం నిర్మించిన మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేయాలని కోరుతూ రైతులకు వానాకాలం పంటకోసం మల్లన్న సాగర్ జలలాను కొడకండ్ల కెనాల్ వద్ద కూడవెల్లి వాగులోకి నీటిని వదిలి రైతుల పంట పొలాలకు నీళ్ళు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేయడం జరిగింది..ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రైతులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతులకు మల్లన్న సాగర్ ద్వారా నీళ్లను వదిలి పంట సమయానికి నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చేస్తే రేవంత్ ప్రభుత్వం రైతుల మీద కక్ష్య సాధింపు చర్యగా నీళ్లు ఇవ్వకుండా ఆట ఆడుతున్నారని



అన్నారు. మూడు రోజుల్లో నీళ్లను వదలకుంటే మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు..

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అధికారులనిర్లక్ష్యం

**నంగునూరు( ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు నంగునూరులోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కోటాలో ఇవ్వాల్సిన ప్రొసీడింగ్స్ కాపీలు సైతం అధికారులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కోటలో మంజూరు ఆయన లబ్ధిదారులకు గ్రామాల్లో ఉండే స్థానిక బిఆర్ఎస్ నాయకులకు సమాచారం ఇవ్వకుండా ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ నాయకులే ఇష్టానుసారంగా అందజేస్తున్నారని గట్లమల్యాల, రాంపూర్, తిమ్మయపల్లి గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. నంగునూరు మండలంలో ఆయా గ్రామాలలో అధికారులు కావాలనే జాప్యం చేస్తున్నారని, దీని వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిరసనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, మంజూరు పత్రాల జారీలో పారదర్శకత పాటించాలని కోరారు. ఎమ్మెల్యే కోటాలో మంజూరైన లబ్ధిదారులకు వెంటనే మంజూరు పత్రాలు అందించాలని,స్థానిక గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని, నంగునూరు ఎంపిడిఓ కార్యాలయంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వినపత్రం అందజేశారు

## దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి )16 జూలై :** దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా దివ్యాంగులకు ఉపకరణాలకు దరఖాస్తు చేసుకున్న వారి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఓ, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పరికరాల ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకున్న 122 మంది ఉన్నారని చెప్పారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించడం జరిగింద న్నారు . త్వరలో అర్హులైన దివ్యాం 9 వివిధ పరికరాలు మంజూరు చేయడంజరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, రవాణా శాఖ అధికారి విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వో అనిలా, డిపిఎం యాదయ్య సంబంధిత దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ



**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూలై 16:** నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రం సాయి కృష్ణ గార్డెన్ నందు గురువారం జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు.కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ తెలిపారు.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న ఈ కార్యక్రమానికి ఉదయం 9 గంటల వరకు లబ్ధిదారులు, నాయకులు చేరుకోవాలని కోరారు.కావున కొల్చారం మండలంలోని కొత్త రేషన్ కార్డు,కళ్యాణ్ లక్ష్మీమంజూరైనా లబ్ధిదారులు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశ్వర గౌడ్ ఒక ప్రకటన లో కోరారు.

## మహంకాళి ఆలయప్రమాణ స్వీకార కార్యక్రమం,,,,,

సభ్యులచే ప్రమాణం చేయించిన ఇన్స్పెక్టర్ రంగారెడ్డి,,,



**రామాయంపేట జూలై 16 ప్రజా జ్యోతి** రామాయంపేట ప్రసిద్ధి చెందిన అమ్మోరు గడ్డ అమ్మోరుగా వెలిసిన మహంకాళి దేవాలయ ఆలయ కమిటీని అధికారికంగా ప్రకటించిన అనంతరం ధర్మ కర్త సభ్యులను 12 మందిని గురువారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా దేవాలయ ఇన్స్పెక్టర్ రంగారెడ్డిచే సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి తో పాటు కాంగ్రెస్ నాయకులు పట్టణ కార్యకర్తలు ఆలయ పూజారి పురోహితులు సిబ్బంది ఆలయ ధర్మకర్త పాండురంగా చారి తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థినికి ఎంపిక

కోహెడ, జూలై 16 (ప్రజా జ్యోతి) కోహెడ మండలం నాగసముద్రాల గ్రామానికి చెందిన తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ విద్యార్థిని పబ్బతి రోహిణి ప్రతిభతో చేస్తూ బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు గెలుచుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింలు ఆమె ఎంపికను ప్రకటించారు. విద్యార్థిని రోహిణిని ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని రోహిణి ఈ విజయాన్ని సాధించడానికి చూపిన కృషి మరియు మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయుల మార్గనిర్దేశం ముఖ్య పాత్ర పోషించిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో



విద్యార్థులకు ఉత్సాహం కలిగించేలా ప్రత్యేకంగా సభ కూడా నిర్వహించారు.

# ఘనంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

జగదేవపూర్ : జూలై 16(ప్రజాజ్యోతి) అలిరాజ్ పేట, నిర్మల్ నగర్ గ్రామంలో శ్రీ పోచమ్మ, శ్రీతలాదేవి, నాభిషిలా శ్రీ రేణుకాఎల్లమ్మ దేవి నూతన విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని నాభిషిలకు ఆడపడుచులందరు అభిషేకం చేశారు. అలాగే అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ దేవతల అనుగ్రహముతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, నూతన దేవుతా విగ్రహ ప్రతిష్టా వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి కరుణాకటాక్షాలు ఉంటాయని, మూడు రోజులుగా పోచమ్మ తల్లి, శ్రీతలదేవి, నాభిషిలా, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి వేడుకలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కొందండం ధర్మ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ లక్ష్మీ – చంద్రశేఖర్ రెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి రమ్య – రవి, మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి బత్తిని నర్సింలు, ఎల్లేష్ ,కొందండం శ్రీనివాస్ రెడ్డి, రాం చెంద్రరెడ్డి, ఏళ్ళు నర్సింహ్మ రెడ్డి,



రాంచంద్ర రెడ్డి ఎల్లు రామ్ రెడ్డి ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి కోదండం శ్రీనివాస్ రెడ్డి కోదండం బాబు రాచమల్ల కిష్టయ్య, సురేష్ చారి లోకేష్, బాలసాయి, సినీ హీరో అనిల్ మొగిలి, తెరాస గ్రామ అధ్యక్షులు కర్రె యాదగిరి గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా డి. ఏ. పి వాడకంపై రైతులుకు



అవగాహన

జగదేవపూర్ :జూలై 16(ప్రజాజ్యోతి) గుళికల రూపంలో ఉండే యూరియా, డి ఏ పి ల కంటే నానో టెక్నాలజీతో తయారైన ద్రవ రూప ఎరువులతో రైతులకు మేలు జరుగుతుందని జగదేవపూర్ మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు అన్నారు. జగదేవపూర్ మండలం జగదేవపూర్, అలి రాజ్ పేట గ్రామాల రైతులకు నానో యూరియా, డి ఏ పి వల్ల కలిగే ప్రయోజనాలపై ఇఫ్కో కంపెనీ ప్రతినిధులతో కలిసి బుధవారం రైతులకు అవగాహన ఎక్కువ ఎరువులు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందని అపోహతో రైతులు మోతాదుకు మించి ఎరువులను వాడుతూ అధికంగా పెట్టుబడి పెడుతూ పెట్టుబడి భారం పెంచుకుంటున్నారన్నారు. అలాకాకుండా నానో టెక్నాలజీతో తయారుచేసిన ద్రవరూప యూరియా, డి ఏ పి లను వాడడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చు అని అన్నారు. డి.ఎ.పి ని మోతాదుకు మించి వేయడం వల్ల మొక్క తీసుకోక పోగా మిగిలిన ఎరువు భూమిలో పేరుకుపోయి నేలల్లో ఆమ్లత్వం పెరగటం వల్ల పంట దిగుబడి పై ప్రభావం పడుతుందన్నారు. నానో ఎరువులను పంటలపై పిచికారి చేసుకోవడం వల్ల వివిధ దశల్లో అవసరమైన పోషకాలను నేరుగా ఆకుల ద్వారా అందించి అధిక దిగుబడి పొందవచ్చు అని సూచించారు. యూరియా అతిగా వాడటం వల్ల నేల నిస్సారంగా మారడంతో పాటు మొక్కకు కావలసిన పోషకాలు సమతుల్యత శాఖీయ ఉత్పత్తి పెరిగి చీడపీడల అధికంగా ఆశించి పంటలను నష్టపరుస్తాయని అన్నారు. అనంతరం నానో యూరియాను ప్రత్తిలో స్ప్రే చేసి ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ ప్రతినిధి ఈశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, సాయి ప్రసన్న, ఎరువుల డీలర్లు రైతులు పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళ మృతి

రాయికోడ్ జూలై 16 (ప్రజా జ్యోతి) పత్తి పంటలో కలుపు తీస్తుండగా పాముకాటుకు గురై వివాహిత మృతి చెందిన ఘటన బుధవారం రాయికోడ్ మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని సింగీతం గ్రామానికి చెందిన అనిసాబేగం(35)కు నలుగురు పిల్లలు, గత కొన్ని రోజుల క్రితం వారి భర్త చనిపోయినాడు. అదే గ్రామానికి చెందిన రాయిపల్లి పర్వయ్య గారి పత్తి చేనులో కలుపుతీస్తుండగా పాము కాటేయడంతో 108 అంబులెన్స్ లో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. వారి అన్న నల్లంపల్లి గ్రామానికి చెందిన జైనోద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు.

## వర్గల్ క్షేత్రంలో...

**దిలీప్ రెడ్డి ప్రత్యేక పూజలు**



ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరీ క్షేత్రంలో సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. చదువుల తల్లి శ్రీ విద్యాధరి క్షేత్ర మహత్యం చాలా గొప్పదని పేర్కొంటూ అమ్మవారి ఆశీర్వచనాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## రాయపోల్ ఎస్ఐ మానసకు అభినందనలు తెలిపిన బిఎస్పి రాయపోల్ మండల అధ్యక్షులు సోకం స్వామి



రాయపోల్ జులై16ప్రజా జ్యోతి నూతనంగా రాయపోల్ మండల ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కుంచం మానసను బహుజన్ సమాజ్ వాజ్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఎస్సై మానస మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని శాంతి భద్రతలకు ప్రజల అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు శాంతియుతంగా ఉండాలని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని ఎస్సై మానస పేర్కొన్నారు శాంతి భద్రతల పరిరక్షణ కోసం అన్ని పార్టీల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు సహకారం అందించాలని ఎస్సై మానస అన్నారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల కృష్ణ ప్రధాన కార్యదర్శి కాళ్ల స్వామి తూర్పు శ్రవణ్ కుమార్ బీఎస్పీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# మద్యం అమ్మొద్దు..అమ్మితే జరిమానా

- పెద్దమాసాన్ పల్లిలో మహిళ సంఘాల తీర్మానం

**తొగుట జూలై16 (ప్రజా జ్యోతి):** సిద్దిపేటకు జిల్లా తొగుట మండలం పెద్దమాసాన్ పల్లి గ్రామములో దాదాపుగా పది బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. దీనివలన గ్రామములో ఉన్న కొందరు మద్యానికి బానిసై, ఊర్లో ఉన్న స్కూల్లో, చెరువు కట్టలపై, క్రీడా మైదానాల్లో మద్యం తాగుతూ రోడ్లపై వెలుతున్న ఆడవారిపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారి ఇండ్లల్లో తల్లిదండ్రులతో గొడవలు పడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అదే విధంగా మా గ్రామములో ఉన్న ప్రముఖ దేవస్థానము శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయము దగ్గర దర్శనానికి వచ్చిన భక్తులు ఊర్లో మరియు గుడి దగ్గర ఉన్న బెల్టు షాపుల్లో మద్యాన్ని కొనుగోలు చేసి త్రాగి, అజాగ్రత్తతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. బుధవారము రోజున



గ్రామములోని మహిళలు, మహిళా సంఘాలు మరియు యువకులు కలసి ఇకనుండి గ్రామములో బెల్టు షాపుల్లో మద్య అమ్మకూడదని స్వచ్చందంగా తీర్మానించుకున్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా నేడు కోహెడలో స్టీల్ బ్యాంక్ ప్రారంభం

- 276 మహిళా సంఘాల ఆధ్వర్యంలో బ్యాంకుల నిర్వహణ
- గ్రామీణ శుభకార్యాల్లో స్టీల్ గిన్నెలు తప్పనిసరి
- పెళ్లిళ్లకు, కార్యాలకు అద్దెకు స్టీల్ భార్తన్లు
- ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించే దీర్ఘకాలిక పథకం
- రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్న హుస్నాబాద్ మోడల్



**సిద్దిపేట//కోహెడ, జూలై 16 (ప్రజా జ్యోతి)** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుగానే పలు చర్యలు చేపడుతున్నారు. అదే క్రమంలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపితమైన స్టీల్ బ్యాంక్ కార్యక్రమాన్ని ఈ రోజు సాయంత్రం 4 గంటలకు కోహెడ మండల కేంద్రంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభించనున్నారు. నియోజకవర్గంలోని 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌ల నిర్వహణ బాధ్యతలు అప్పగించగా, గ్రామగ్రామాన పెళ్లిళ్లు, శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చిన ఈ వినూత్న కార్యక్రమానికి ప్రజలు విశేష స్పందనను అందిస్తున్నారు. ఈ స్టీల్ బ్యాంక్‌లలో టిఫిన్ ప్లేట్లు, లంచ్ ప్లేట్లు, టీ–వాటర్ గ్లాసులు, చెంచాలు, బకెట్లు, వంట గిన్నెలు వంటి వస్తువులు అందుబాటులో ఉండనున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వీటి నిర్వహణ జరుగుతోంది. అద్దె విధానంలో ప్రజలకు వీటిని అందుబాటులోకి తెచ్చి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే ప్రధాన ఉద్దేశం. ఇప్పటికే నియోజకవర్గంలోని 164 గ్రామాల్లో, 20 మున్సిపల్ వార్డుల్లో మొత్తం 6,443 మహిళా సంఘాల్లో 69,706 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణతో పాటు మహిళా సంఘాలకు ఆదాయ మార్గాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో తొలిసారిగా గవర్నర్ పర్యటన జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హైమావతి పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

లింగారావు



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక** : నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డ్ చాలా అవసరమని, కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల రేషన్ కార్డుల కళ నెరవేరిందని, పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగారావు అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట చౌరస్తాలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పేదలకు అందని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నారకే అత్యధిక సంఖ్యలో రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షలకు పైగా రేషన్ కార్డ్ లకు దరఖాస్తు చేసుకొగా, ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా తమ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొండపాక మండలంలో కొత్తగా 1684 అప్లికేషన్ ఇవ్వగా 1445 కార్డులు మంజూరైనట్లు తెలిపారు. రేషన్ కార్డులు ఇంత పెద్ద సంఖ్యలో మంజూరు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కొండపాక మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బట్ట పరశురాములు, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, అడ్వకేట్ రాజు, సిద్దులు, నరేష్ పాల్గొన్నారు.

## ఆర్విఎం హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభించిన

శనిగర బాబు



**నంగునూరు( ప్రజా జ్యోతి)** నంగునూరు మండలం లోని నర్మెట్ట గ్రామంలో వర్షాకాలం సీజనల్ వ్యాధుల మాజీ ఎంపిటిసి బాబు ఆధ్వర్యంలో ఆర్విఎం హాస్పిటల్ వారిచే ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్విఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్స్ 211 మంది పేషెంట్లకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. అవసరమైన వారికి గుండె పరీక్షలు ఉచితంగా ఈసీజీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్లు, మంచినీళ్ల లక్ష్మణ్, సంతోష్ కుమార్, కనకయ్య ,హాస్పిటల్స్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గ్రామ సంఘం పతాధికారులకు ఆరోగ్య పరీక్షలు...

- ఏపీఎం శ్రీనివాస్



**తొగుట జూలై16( ప్రజా జ్యోతి):** ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం తొగుట మండలంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లో మండలంలోని గ్రామ సంఘం పతాధికారులకు మరియు వివోఏలకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెర్ప్ సీఈవో మేడం గారి ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య మరియు జిల్లా మెడికల్ అధికారుల అనుమతితో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏపిఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ ఆరోగ్య కార్యక్రమం తొగుటలో రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఈరోజు రానివారు రేపు కూడా హాజరు కావచ్చు అని తెలిపినారు గ్రామ సంఘం పతాధికారుల యొక్క ఆరోగ్య ప్రొఫైల్ ను సక్రమంగా సిద్ధం చేసి భద్రపరిచి సెర్ప్ కార్యాలయం కి పంపడం జరుగుతుందని తెలిపారు మహిళలు రక్తహీనత కారణంగా ఆరోగ్య ఇబ్బందులను చాలా ఎదుర్కొంటున్న కారణంగా ఆరోగ్యపరమైన చర్యలకు తీసుకొనుటకు మహిళలకు హిమోగ్లోబిన్ బి12 బి త్రీ మరియు లివర్ ఫంక్షన్ పరీక్షలు చేయించడం జరుగుతుందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట డాక్టర్.. రాధాకృష్ణ మరియు టెక్నికల్ సిబ్బంది విజయ్ కుమార్ .. స్వరూప భవిత జ్యోతి మరియు గ్రామ సంఘాల పతాధికారులు మరియు వివోఏలు సీసీలు రజిని విజయ వరలక్ష్మి భాస్కర్ తదితరులు .